తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

ఆదివారం 12 ఏప్రిల్ 2026 | పేజీలు : 8

## మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను,ఆలోచనలను ఆచరించాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :** మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను, ఆలోచనలను మనమందరం ఆచరించాలి అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకల్లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మన దేశం అభివృద్ధి చెందాలంటే మహాత్మ జ్యోతిబా పూలే ఆశయాలను ,ఆలోచనలు మనమందరం ఆచరిస్తూ అమలు చేస్తూ దేశ అభివృద్ధిని సాధించవచ్చు అని, సమాజంలోని అసమాన తలను తొలగించవచ్చని కలెక్టర్ అన్నారు.సామాజిక సమానత్వం సాధన కోసం జ్యోతి బా పూలే అప్పటి సమాజంలో పోరాటం చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకోవాలని, సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు.అంతకంటే ముందు పెద్దపల్లి లోని మహాత్మా జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని లు కూచిపూడి నృత్యం ప్రదర్శన చేసి అలరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి జే.రంగా రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ ప్రకాశ్, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో ప్రపంచ స్థాయిలో రాణించాలి

### మంత్రి కొండ సురేఖ మనవడిని అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, ( జనంసాక్షి) :** రాయ్ చెస్ అకాడమీ నిర్వహించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చెస్ పోటీల్లో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మనువడు కొండా శ్రేయాన్ష్ మురలీ కృష్ణ పటేల్ ప్రపంచ రికార్డు సాధించిన సందర్భంగా శనివారం ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంత్రి కొండ సురేఖ మనవడు కొండా శ్రేయాన్ష్ మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. మంత్రి శ్రీధర్ బాబు చిన్నారి ప్రతిభను మెచ్చుకొని, చెస్ పోటీల్లో ప్రపంచస్థాయి లో రాణించి, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.



## హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని

# కచ్చితత్వంతో పూర్తి చేయాలి

- హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు ఫిజికల్ వెరిఫికేషన్ తప్పనిసరి
- సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం,పెద్దపల్లి తహసిల్దార్ కార్యాలయం తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సుల్తానాబాద్,ఏప్రిల్ 11(జనంసాక్షి) :** హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల జనగణన కార్యక్రమాన్ని కచ్చితత్వంతో, సమగ్రంగా పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని సుల్తానాబాద్ పురపాలక సంఘం లో జరుగుతున్న జనగణన ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లకు సంబంధించి ఫిజికల్ వెరిఫికేషన్‌ను తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు.

పట్టణంలోని ల్యాండ్‌మార్క్‌లు, పాఠశాలలు, దేవాలయాలు, కార్యాలయాలు తదితర గుర్తులను బ్లాక్ వారీగా స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు.హౌస్ లిస్టింగ్ బ్లాక్‌కు సంబంధించిన వివరాలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి డిప్యూటీ తహసిల్దార్ విజయ్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ ఏర్పాటుకు

# తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

- నెరవేరిన సుల్తానాబాద్ ప్రజల చిరకాల స్వప్నం
- మినీ ట్యాంక్ బండ్ గా సుల్తానాబాద్ ఊర చెరువు
- జీవో నంబర్ 170 ద్వారా రూ.8.77 కోట్లు మంజూరు
- ఉత్తర్వులు జారీచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





**సుల్తానాబాద్, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** గత ప్రభుత్వ హయాంలో సుల్తానాబాద్ పట్టణంలో అభివృద్ధికి నోచుకోని ఊర చెరువుకు ఎట్టకేలకు మహర్దశ లభించిది. ప్రభుత్వ విప్,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఇచ్చిన మాట ప్రకారం ఊర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా సుందరీకరణ చేసేందుకు రూ. 8 కోట్ల 77 లక్షల 50 వేల రూపాయలు మంజూరి చేయించారు. ఈ మేరకు తాజాగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి ఈ. శ్రీధర్ జీవో 170 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు తెలిపారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మాట్లాడుతూ చాలా కాలంగా సుల్తానాబాద్ పెద్ద ఊర చెరువును అభివృద్ధి చేస్తామని గతంలోని పాలకులు మాయ మాటలు చెప్పి పబ్బం గడుపుకున్నారనీ ధ్వజమెత్తారు.. దీంతో రాను రాను చెరువు కట్టకు బుంగలు ఏర్పడి ప్రమాదకర పరిస్థితికి ఏర్పడింది. సాగునీటి స్థిరీకరణ కూడా కుంటుపడింది. రైతులు చాలాకాలంగా ఇబ్బందులు పడుతూ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి మొరపెట్టుకున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. ఈ క్రమంలో ఎన్నికల్లో మేము ఇచ్చిన హామీ మేరకు చెరువును మినీ ట్యాంక్ బండ్ గా అభివృద్ధి చేసేందుకు పట్టుదలతో కృషిచేసి నిధులు మంజూరు చేయించడం జరిగిందని వెంటనే టెండర్లు పిలిచి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింద న్నారు. సుల్తానాబాద్ మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధుల మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నీటిపారుదల ఆహార పౌర సరఫరాల శాఖ మాత్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కి,జిల్లా మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సుల్తానాబాద్, సుగ్లాంపల్లె, కందునూరుపల్లె తో పాటు చెరువు కింద పంట పొలాలు సాగు చేసే వివిధ గ్రామాల రైతాంగానికి శుభాకాంక్షలు తెలియజేశారు. చెరువు కట్ట ఆధునికరణ వల్ల సాగునీటి స్థిరీకరణతో పాటు సుల్తానాబాద్ పట్టణంలో బావుల్లో సైతం నీటి నిలువలు పెరుగుతాయని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధిలో భాగంగా ఈ చెరువును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజల ఆశీస్సులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేపించినందుకు సుల్తానాబాద్ ప్రాంత ప్రజలు, పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.



# చందపల్లిలో ఆరోగ్య వైద్య శిబిరం

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని చందపల్లి సబ్ సెంటర్ లో శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాగినేడు(పి హెచ్ సి) సిబ్బంది ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలకు షుగర్ ,బిపి, పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే తాజా ఆహారం తీసుకోవడం, సీజన్ పండ్లు, మజ్జిగ, ఖర్జూర లాంటి పదార్థాలు తీసుకోవాలని, సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ఎం.ఎల్.హెచ్.పి నవ్య, ఏఎన్ఎం శైలజ, ఆశాలు లతా రజిత, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం పూలే ఆశయం

### బీసీ జేఏసీ జిల్లా చైర్ పర్సన్ దాసరి ఉష

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**



మహిళా విద్య, సామాజిక సమానత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయం అని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష కొనియాడారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలో శనివారం మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి ఉష పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భారతదేశంలో బహుజన వర్గాల అభ్యున్నతి, మహిళల విద్యా వికాసానికి జ్యోతిరావు పూలే చేసిన కృషి అనన్య సామాన్యమని అన్నారు. పూలే చూపిన చొరవతోనే నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. తన భర్త ఆశయాల కోసం సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను భరించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి విద్యా ప్రభంజనాన్ని సృష్టించారని గుర్తు చేశారు. వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాదిగశక్తి వ్యవస్థాపకుడు బొంకూరి సురేందర్ సన్నీ, బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి శంకర్, జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, జిల్లా కన్వీనర్లు, బీసీ జేఏసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో ఏ సి పి జి కృష్ణ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు

**- సరైన ధ్రువపత్రాలు లేని 75 వాహనాలు సీజ్**

**- బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారి వద్ద నుండి మద్యం సీజ్**

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి సాగర్ రోడ్డు లో శనివారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసిపి జి.కృష్ణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొని సాగర్ రోడ్ లోని ఇల్లులను చెక్ చేసి సరైన ధ్రువపత్రాలు లేని 70 ద్విచక్ర వాహనాలను నాలుగు ఆటోలను, ఒక ట్రాలీ ను పట్టుకోవడం జరిగిందనీ తెలిపారు.మరియు బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న వారి వద్ద నుండి మద్యం సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏసిపి జి కృష్ణ మాట్లాడుతూ పట్టణంలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించినారు. వేరే రాష్టం నుండి వచ్చి కిరాయికి ఉంటున్న వారి గుర్తింపు వివరాలు తీసుకోవాలని కాలనీ వాసులకు తెలపడం జరిగింది. పట్టణంలో నెంబర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చెయ్యడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐలు, సబ్ డివిజన్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.





# ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**- అంటరానితనం-కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభ్యున్నతికి విషశకృషి చేసిన మహానుభావుడు**

**- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
మహాత్మా జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణంలో వారి విగ్రహానికి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళల అభ్యున్నతికి విశేష కృషి చేసిన మహానుభావుడని పేర్కొన్నారు. 1873 సెప్టెంబర్ 24న ఆయన సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు సాధించేందుకు నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఈ సంఘంలో అన్ని మతాలు, కులాలకు చెందిన ప్రజలకు సమాన అవకాశాలు కల్పించబడినట్లు ఆయన వివరించారు.భారతదేశంలో సామాజిక సంస్కరణ ఉద్యమంలో జ్యోతిరావు పూలే ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచారని, ఆయన తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యకు మార్గదర్శకులుగా నిలిచారని కొనియాడారు. 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించడం ద్వారా మహిళా విద్యకు నాంది పలికారని గుర్తుచేశారు.అణగారిన వర్గాలు,మహిళల అభివృద్ధి కోసం విద్యను ఆయుధంగా ఉపయోగించిన గొప్ప సంస్కర్త జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ పెంచాల శ్రీధర్ రమాదేవి, పూదరి చంద్రశేఖర్, మండల ఉపాధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, పాత కోర్టు దగ్గర, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి, పూలమాలలు వేసి, ఘనంగా కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనంతరం కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగాని సారయ్య గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే, బడుగు బలహీన వర్గాల నాయకుడిగా, బలహీన వర్గాలు, విద్య ద్వారా, సామాజిక మార్పు వస్తుందని. ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, విద్య, సామాజికంగా, ఆర్థికంగా ఎదగడానికి కృషి చేసినారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీమాన్, సయ్యద్ మస్రత్, ఉప్పు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కొట్టే స్వరూప సదానందం, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, టి సుభాష్ రావు, నల్లాల సురేష్, బొంకురి నర్సయ్య, భీమోజు సురేందర్, ముక్కెర రాజేశం, నక్క సంతోష్, నక్క సతీష్, తిర్రి రాజేందర్ గౌడ్, గంగుల వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలం దృశ్యా అబ్బాపూర్ బస్టాండులో చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**



జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో శనివారం బస్టాండ్ వద్ద వెసవి కాలం దృష్ట్యా ప్రయాణికుల దాహం తీర్చేందుకు చలివెంద్రం ప్రారంభించిన గ్రామ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు.వార్డు సభ్యులు చిప్ప అరుణ్,బోడిగె లక్ష్మణ్,పబ్బల శంకర్,శేరి నర్సింగ్,జన్నారపు పద్మ, మారం నాగరాజు,టెక్కం రమేష్, గన్ను లక్ష్మారెడ్డి,వడ్లకోండ సురేష్,ఫైర్ చిన్నయ్య,శ్రీరాముల అంజయ్య,మహి, నర్సయ్య,బోమ్మనవెని కోమురయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రోడ్డుకు ఇరువైపుల మొలిచిన చెట్లను, పిచ్చి మొక్కలను తొలగించిన గ్రామ పంచాయతీ పాలకవర్గం

**పెద్దపల్లి,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం తురుకల మద్దికుంట నుండి గొల్లపల్లి వెళ్ళే రహదారి ఇరువైపుల ఉన్న చెట్లను, పిచ్చి మొక్కలను జెసిబి, ట్రాకర్ తో తొలగించారు. పలు మూల మలుపుల వద్ద భారీగా చెట్లు మొలవడంతో ప్రమాదంగా మారి ఉన్నట్లు గుర్తించి గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ గోగు రాజయ్య దృష్టికి తీసుకుపోగా స్పందించి స్థానిక వార్డు సభ్యులు కొండ స్వరూప-శ్రీనివాస్ , వేల్పుల శ్రీనివాస్, తో కలిసి శనివారం తొలగించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బోయిని పోషాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో లావణ్యకు మరో మైలురాయి..!!

**రామగిరి నంబమ్మ కన్నం బొందయ్య జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు**

**మండుటెండల్లో ప్రయాణికులకు చలివేంద్రం- సేవా తపనకు నిలువెత్తు నిదర్శనం**

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :**




రామగిరి మండలంలోని ముస్త్యాల గ్రామంలో మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. మండుటెండల్లో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, గోదావరిఖని–మంథని ప్రధాన రహదారిపై గత ఐదు సంవత్సరాలుగా, చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి ఆదర్శంగా నిలిచారు. శనివారం ప్రయాణికులకు కోసం చలివేంద్రం ఏర్పాటు చేయడంతో హర్షంవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ....మంథని–కాళేశ్వరం మార్గంలో వందలాది మంది ప్రయాణించే ఈ రహదారిపై తాగునీటి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యను గుర్తించిన లావణ్య, వెంటనే స్పందించి చలివేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రయాణికులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సేవా కార్యక్రమం రామగిరి నంబమ్మ, కన్నం బొందయ్యల జ్ఞాపకార్థంగా ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం విశేషమన్నారు. సేవలో ముందుండే నాయకత్వం ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చూపడంలో ఆమె ఎప్పుడూ ముందుంటారని గ్రామస్థులు ప్రశంసిస్తున్నారు. ఎండల తీవ్రత మధ్య దాహార్తిని తీర్చేందుకు చేసిన ఈ ప్రయత్నం, ఆమె ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధతను మరోసారి స్పష్టం చేసింది. ప్రశంసల వర్షం,ఈ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు అభినందిస్తూ, లావణ్య సేవా తపనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండే నాయకురాలిగా ఆమెకు మరింత పేరు ప్రతిష్ఠలు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రామగిరి నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఆర్జీ-2 సివిల్ విభాగంలో

# జ్యోతిరావుపూలే జయంతి

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి):**



మహత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా సివిల్ డిపార్ట్మెంట్లో బీసీ వెల్ఫేర్ సంఘం తరఫున వేముల కుమారస్వామి అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ విభాగం ఎస్ఈ బాలరాజు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యతను కార్మికులకు వివరించారు. విద్య ద్వారానే అజ్ఞానం తొలుగుతుందని జ్ఞానం పెంపొందుతుందని కుటుంబ అభివృద్ధికి, సమాజ అభివృద్ధి విద్య ఎంతో కీలకమన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ లిఖిత్, సూపర్వైజర్లు రవి కుమార్, హరీష్, సురేష్, రామ్‌కోటి, ఉద్యోగులు లక్ష్మీనారాయణ, ముస్కుల అనిల్ రెడ్డి, రాజ్ కుమార్, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే స్ఫూర్తితో ముందుకు సాగుదాం

## చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలి:కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** సమాజ సంఘసంస్కర్త, జ్ఞానమే వికాసమని చెప్పి బాలికల విద్య కోసం కృషి చేసిన మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదామని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి కలెక్టర్, డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగరం మేయర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ప్రజా ప్రతి నిధులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ఏప్రిల్ నెలలో మహనీయులు జన్మించారని, సమాజానికి పూలే అసమాన సేవలు అందించారన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు, గౌరవం సాధ్యమని.. చదువును నిర్లక్ష్యం చేయవద్దని యువతకు సూచించారు. ఆ రోజు ల్లోనే చదువు గొప్పతనం తెలుసుకొని బాలికలకు విద్య అందించేందుకు పాఠశాలలు, అనాథల కోసం ఆశ్రమాలు ఏర్పాటు చేసిన మహనీయుడని పేర్కొన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... 200 ఏళ్ల కిందటే అన్ని సమస్యలకు చదువే పరిష్కారమని నమ్మి బాలికల విద్యను ప్రోత్సహించారని గుర్తు చేశారు. అంబేద్కర్ ముగ్గురు గురువుల్లో ఒకరైన పూలే కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని పేర్కొన్నారు. పూలే స్ఫూర్తితో రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ సమాజంలో అంతరాలు తగ్గించేందుకు కృషి చేస్తుందని వివరించారు. అందులో భాగంగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... చదువుతోనే జ్ఞానం లభిస్తుందని, జ్ఞానంతో మన సమస్యలు మనమే పరిష్కరించుకుని శక్తి వస్తుందని పేర్కొన్నారు. తన భార్య సావిత్రిబాయికి చదువు చెప్పి ఉపాధ్యాయురాలు చేసిన ఘనత ఆ మహనీయుడి సొంతమని గుర్తు చేశారు. మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. సామాజిక అడ్డంకులను దాటుకుని బాలికలు చదువుకునేలా పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. డిప్యూటీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పూలే అన్నివర్గాల అభ్యున్నతికి కృషి చేశాడని వివరించారు. ఈ సందర్భంగా పలువురు పూలే జీవితం గురించి వివరించారు. అనంతరం అంబేద్కర్, పూలే ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## హెల్త్ డే పురస్కరించుకొని కెమిస్ట్స్ & డ్రగ్గిస్ట్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు

**కరీంనగర్ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున కరీంనగర్‌లో హెల్త్ డే ను పురస్కరించుకొని అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, కోర్టు ప్రాంగణం నుండి కెమిస్ట్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీలో డిసిఏ అధికారులు, పోలీస్ విభాగం ప్రతినిధులు , జిల్లాలోని కెమిస్టు పెద్ద సంఖ్యలో పాల్గొని "సే నో టు డ్రగ్స్ " నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. కెమిస్ట్ భవన్‌లో జరిగిన ప్రధాన కార్యక్రమం డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరసయ్య అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా డి.ఎస్.పి ఉపేందర్ ,ఈగిల్ ఫోర్స్ నార్కోటిక్ సి.ఐ రఫిక్ , డిఎంహెచ్వో డాక్టర్ వెంకట్ నారాయణ పాల్గొన్నారు. జిల్లాలోని దాదాపు 200 మంది కెమిస్టు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని తమ బాధ్యతను చాటిచెప్పారు. వాగేశ్వరి ఫార్మసీ కాలేజీలో విద్యార్థులలో సృజనాత్మకత , సామాజిక బాధ్యత పెంపొందించేందుకు క్విజ్ ప్రోగ్రామ్, ఎస్సే రైటింగ్, పెయింటింగ్ పోటీలు నిర్వహించబడినవి. ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి ఉపేందర్ , డాక్టర్ నరసయ్య "సే నో టు డ్రగ్స్ " , హ్యాబిట్ ఫోర్మింగ్ డ్రగ్స్ పై సమగ్ర అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నివారణలో కెమిస్టుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కెమిస్టు ఠ డ్రగ్గిస్టు అసోసియేషన్ అధ్యక్షులు కంటాల రామ్మోహన్ , ప్రధాన కార్యదర్శి మునీందర్ , కోశాధికారి కొంజర్ల మహేష్ , గౌరవాధ్యక్షులు ఎం. రమేష్ , సీనియర్ నాయకులు జిల్లా అశోక్ , అడిషనల్ సెక్రటరీ పి. వెంకటేశ్వర్లు , పాపిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ కమలాకర్, డయాగ్నొస్టిక్ చైర్మన్ తిరుపతి రావు పాల్గొన్నారు.

## గంజాయి సేవిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు

**బాన్సువాడ ఏప్రిల్ 11 (జనం సాక్షి )**

బాన్సువాడ: బాన్సువాడ పరిధిలోని ఇబ్రహీంపేట్ గ్రామ సమీపంలో గంజాయి సేవిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు.కేసు వివరాలు ఇలా ఉన్నాయి: తేదీ 11-04-2026 మధ్యాహ్న సమయంలో ఇబ్రహీంపేట్ గ్రామ సమీపంలో కొంతమంది వ్యక్తులు గంజాయి సేవిస్తున్నారనే సమాచారంపై ఎస్సై టి. వెంకట్రావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అక్కడ గంజాయి సేవిస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని, వారికి డ్రగ్ పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలింది.అనంతరం పంచుల సమక్షంలో వారి వద్ద నుండి సుమారు 15 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు బాన్సువాడ సిఐ తెలియజేశారు .



## మాజీ వీఆర్వో బాల్ రెడ్డి దశదినకర్మలో పలువురు నివాళులు

## జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డికి పలువురి పరామర్శ

**చిగురుమామిడి ఏప్రిల్ 11 (జనంసాక్షి):** మండలంలోని గుణుకులపల్లే గ్రామ పరిధిలోని అరకాలపల్లెకు చెందిన మాజీ విఆర్ఓ,ఇందుర్తి పాలకేంద్రం తొలి చైర్మన్ గాదే బాల్ రెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పలువురు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు చింతపూల నరేందర్,కొంకట మౌనిక,పీచు సత్యనారాయణ రెడ్డి, నాయకులు చిట్టుమల్ల రవీందర్, గవ్వ వంశీధర్ రెడ్డి,సాంబారి కొమురయ్యలు బాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పలువురు మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు,రైతులకు చైర్మన్ గా అనేక సేవలు అందించాలని గుర్తు చేశారు. వీఆర్వో గా క్రమశిక్షణ గల ఉద్యోగిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారని, బాల్ రెడ్డి చేసిన సేవలు మరువలేనివని పలువురు పేర్కొన్నారు. జర్నలిస్ట్ రఘునాథ్ రెడ్డి ని పలువురు పరామర్శించి బాల్ రెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో చింతపుల నాగయ్య,ముస్కు అంజారెడ్డి, బూడిద సదాశివ,బడుకోలు దేవేందర్ రెడ్డి,కుతుబుద్ధిన్,యాళ్ల జనార్దన్ రెడ్డి,కానుగంటి సత్యం రెడ్డి,తోట సతీష్,పచ్చిమట్ల జగన్, మధుసూదన్, అందె సంపత్,పాల్గొన్నారు.





## పోచారంలో జ్యోతిరావు పూలే జయంతి

**ఎడపల్లి, ఏప్రిల్ 11 ( జనంసాక్షి )** : ఎడపల్లి మండలం పోచారం గ్రామంలో శనివారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీరడి జ్యోతి రవికుమార్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (జనంసాక్షి)** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొని ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించిన టీపీపీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి కామారెడ్డి పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాల్పరించిన, టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మానవతావాది,మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా, వారి సేవలను స్మరించుకుంటూవారికి ఘన నివాళులు తెలియజేశారు.కార్యక్రమంలో, మున్సిపల్ కౌన్సిలర్లు,గడ్డమీది మహేష్, మాజీ కౌన్సిలర్లు,పంపరి లక్ష్మణ్,జూలూరి సుధాకర్,సలీం,చాట్ల వంశీ,జమిల్,చేవెళ్ల రాజు,పిడుగు సాయి బాబు,భూపతి,నర్సల్లా మహేష్,బల్ల శ్రీనివాస్, రాశేఖర్,కర్ణాకర్,పండు శ్రీకాంత్,ఆకాష్,ఉన్నారు.

## రామేశ్వర్ పల్లి 2వ వార్డ్ లో డబుల్ బెడ్ రూమ్ కమిటీ ఎన్నిక



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (జనంసాక్షి):** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూం అధ్యక్షులుగా తోకల శ్రీనివాస్ ను శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా షేక్ షాదుల్లా ,రామగుల్ల శంకర్, కట్కూరి రామకృష్ణ, ఎర్రోళ్ల మారుతి, ఉపాధ్యక్షులుగా సంగి శ్యామ్, తోకల అనిల్ కుమార్, సింగల్ వార్ బాలాజీ, గూడెపు బాల్ నర్సు, కోశాధికారులు గంజి దామోదర్, శ్యామ్, సలహాదారులు బోదాస్ పెద్ద రాజయ్య, తెడ్డురవి, వడ్ల లక్ష్మయ్య, మంగళ కిషన్, లింగం, షేక్ అహ్మద్, ఈశ్వర్, పాషా, మోచకిరణ్, చంద్రంలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు తోకల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ షాదుల్లా మాట్లాడుతూ మా మీద అభిమానంతో , మా మీద నమ్మకముతో మమ్ములను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూమ్ వార్డు సభ్యులకు ప్రత్యేకంగా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. డబల్ బెడ్ రూమ్ వార్డు సభ్యులకు ఏ సమస్య వచ్చిన తమ వంతు బాధ్యతగా పనిచేస్తామని మా మీద నమ్మకంతో మమ్ములను అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నుకున్నందుకు రామేశ్వరపల్లి డబల్ బెడ్ రూం ప్రజలందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# ఐఐటి ఒలంపియాడ్ స్టేట్ ర్యాంకుల్లో నలంద అద్భుత విజయం

**ఆర్మూర్, ఏప్రిల్ 11(జనంసాక్షి):**
నలంద హై స్కూల్ విద్యార్థులు ఈభ్యస్ హైదరాబాద్ వారు 2025- 26 విద్యా సంవత్సరం నిర్వహించినటువంటి ఐఐటి ఒలంపియాడ్ రాష్ట్రస్థాయి కాంపిటీటివ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులను సాధించారు.ఈ ఫలితాలు పాఠశాల విద్యా ప్రమాణాలను మరొకసారి విద్యార్థులు చాటి? చెప్పారు.స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు సి - బ్యాట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో ఐదవ తరగతికి చెందిన దేవాంశిక స్టేట్ 1వ ర్యాంక్, ఏడవ తరగతికి చెందిన గుండేటి నిథిన్ స్టేట్ 1వ ర్యాంక్, ఏ- మాట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో ఐదవ తరగతికి చెందిన కే. సాన్విక స్టేట్ 2వ ర్యాంక్ , ఆరవ తరగతికి చెందిన కే. అజిత్ స్టేట్ 3వ ర్యాంక్, ఏడవ తరగతికి చెందిన కె.స్నితిక్ వర్మ స్టేట్ 4వ ర్యాంక్, ఆరవ తరగతికి చెందిన డి.విలక్షణ స్టేట్ 3వ ర్యాంక్, ఏడవ తరగతికి చెందిన గుండేటి నిథిన్ స్టేట్ 2వ ర్యాంక్, ఆర్ -ఎస్ఎం రాష్ట్ర స్థాయి పరీక్షల్లో ఏడవ తరగతికి చెందిన ఎం. వెంకట లక్ష్మి స్టేట్ 3వ ర్యాంక్, ఏడవ తరగతికి చెందిన కాశం రాజశ్రీ స్టేట్ 2వ ర్యాంక్,9వ తరగతికి చెందిన పొడపల్లి చిన్మయి స్టేట్ 2వ ర్యాంక్,నాలుగవ తరగతికి చెందిన అంబల్ల శ్రీమహాలక్ష్మి స్టేట్1వ ర్యాంక్, ఆరవ తరగతికి చెందిన బి.శివమణి శంకర్ స్టేట్ 1వ ర్యాంక్,టి -ఈఏటి రాష్ట్రస్థాయి పరీక్షల్లో ఐదవ తరగతికి చెందిన వేధాంత్,బొడ్డు శ్రీయాంశి 3వ స్టేట్ ర్యాంక్,బి - మ్యాట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో ఎనిమిదవ తరగతికి చెందిన కె.నితీష,
ఎ.హృద్య శ్రీ,పి.నితీష స్టేట్ 3వ ర్యాంక్, ఎనిమిదవ తరగతికి చెందిన పోకల హారిణి స్టేట్ 1వ ర్యాంక్ సాధించారు. కె - సాట్ రాష్ట్రస్థాయి పరీక్షల్లో ఐదవ తరగతికి చెందిన పి.దేవాంశిక స్టేట్ 3వ ర్యాంక్ ,9వ తరగతికి చెందిన ఎన్.సృజన్ రెడ్డి స్టేట్ 1వ ర్యాంక్,ఎన్.స్ఫూర్తి



స్టేట్ 3వ ర్యాంక్ లు సాధించి నలంద హైస్కూల్ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా నలంద యాజమాన్యం మాట్లాడుతూ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన,ప్రత్యేక ఐఐటి ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు,నిరంతర పరీక్షలు, విశ్లేషణ విజయానికి కారణం అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని,విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

### కార్మిక హక్కుల పోరాట యోధురాలు

# నూర్జహాన్ ఇక లేరు

**గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి**

**నివాళి అర్పించిన నిజామాబాద్**

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 11(జనంసాక్షి):**
సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు, సీఐటీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ (45) కన్నుమూశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఆమె, శనివారం ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆమె మరణంతో కార్మిక ఉద్యమాలకు, ముఖ్యంగా అసంఘటిత రంగ కార్మికులకు పెద్ద దిక్కు కోల్పోయినట్లైంది. నూర్జహాన్ జీవితం మొత్తం పోరాటాలకు ప్రతీకగా నిలిచింది. సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా, గ్రామ పంచాయతీ, మున్సిపల్ తదితర రంగాల్లో పనిచేసే కార్మికుల హక్కుల సాధన కోసం ఆమె నిరంతరం పోరాటాలు నడిపారు. తక్కువ వేతనాలు, అసమాన పని పరిస్థితులు, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి సమస్యలపై ఎన్నో ఉద్యమాలను ముందుండి నడిపి, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లారు.కేవలం ఆందోళనలు మాత్రమే కాకుండా, స్థానిక స్థాయిలో పరిష్కారం అయ్యే సమస్యలను అధికారులతో చర్చల ద్వారా పరిష్కరించడంలో కూడా ఆమె కీలక పాత్ర పోషించారు. కార్మికుల ప్రతి సమస్యను తన సమస్యగా భావించి, వారి మధ్యే ఉండి, వారి కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యారు.ఒక దశలో అడవుల్లో అజ్ఞాత జీవితం గడిపిన నూర్జహాన్, ఆ తర్వాత ప్రజా జీవితంలోకి వచ్చి సీపీఎం పార్టీతో కలిసి ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారు. కష్టకాలాల్లో వెనుకడుగు వేయని ధైర్యసాహసాలు, అంకితభావం ఆమెను ప్రత్యేక నాయకురాలిగా నిలిపాయి.నూర్జహాన్ మరణం కార్మిక ఉద్యమాలకు తీరని లోటుగా భావిస్తూ, పార్టీ నాయకులు, కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలుగ్రాఙ్భంతి వ్యక్తం చేస్తున్నాయి. నూర్జహాన్ కి భర్త ఆనంద్ (ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు), కొడుకులు అబ్బాస్, ఆజాద్ ఉన్నారు.

**నివాళి అర్పించిన పలువురు**
నూర్జహాన్ మూర్తి గట్ల పలువురు తమ సంతాపం ప్రకటించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్బాస్ నాటకం సభ్యులు ప్రసాద్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ జయలక్ష్మి నివాళి అర్పించారు. పార్టీ విజయ రాఘవన్ వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత కార్యదర్శి పి వెంకట్ సిఐడి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ ఉపాధ్యక్షులు ఎస్ శ్రమ తమ సంతాపం ప్రకటించారు. సిపిఐఎం నిజామా బాద్ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, నిజాంబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట రాములు పల్లపు వెంకటేష్, శంకర్ గౌడ్ నాయకులు విశాల గంగాధర్ సుజాత తదితరులు నివాళి అర్పించారు.

## 12వ వేజ్ బోర్డు జేబీసిసిఐ కమిటీ ఏర్పాటుకు..

**- బిఎంఎస్ ఆందోళనకు పిలుపు..**
**- బీఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
12వ వేజ్ బోర్డు జేబీసీసీఐ కమిటీ ఏర్పాటుకు బి ఎం ఎస్ ఆందోళనలకు పిలుపునిచ్చిందని బిఎంఎస్ అధ్యక్షులు తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన



విలేకరుల సమావేశంలో యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (ఏబీకేఎంఎస్-బీ ఎం ఎస్),113వ వర్కింగ్ కమిటీ సమావేశం తేది 09-04-2026 మరియు 10-04-2026 తేదీలలో ఒడిశా రాష్ట్రంలోని తాల్చేర్?అంగుల్ ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో దేశంలో ఉన్న బొగ్గు పరిశ్రమలలో యాజమాన్యాలు కార్మికుల సమస్యల పట్ల నియంతృత్వ, నిర్లక్ష్యధోరణి అవలంబిస్తున్నాయని కోల్ ఇండియా సింగరేణి పరిశ్రమలో తీవ్ర ఆందోళనలు చేస్తామని తెలిపినారు. కోల్ ఇండియా,సింగరేణి యాజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఉపసంహరించు కొనుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. అధికారులకు వేతన సవరణ 01-01-2027 నుండి అమలు చేయాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా ముందుగానే అమలు చేయడానికి ప్రయత్నించిందని విమర్శించారు. 11వ వేజ్ బోర్డు జె బి సి సి ఐ ఒప్పందంలో కార్మికులకు ఏ1 గ్రేడ్ లలో వేతనం అధికారుల కంటే ఎక్కువగా ఉందనే కారణంతో వేతన సవరణను అడ్డుకునేందుకు హైకోర్టులో కేసులు వేశారని, ప్రయత్నం విఫలమైన తర్వాత, డిపోర్టు మెంటల్ పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ డిపిఈ (డిపిఈ) నిబంధనలను సాకుగా చూపిస్తూ ఇతర పబ్లిక్ సెక్టార్ సంస్థలతో అధికారుల జీతాలను పోల్చి, హైకోర్టు ద్వారా ఆర్డర్ పొందినట్లు వివరించారు. కోర్టు ఆదేశాలను కోల్ ఇండియా యాజమాన్యం పూర్తిగా అధ్యయనం చేయకుండ,2017 నుండి అధికారుల వేతన సవరణను అమలు చేసిన కాలం నుండి పరిగణలోకి తీసుకోవడం వల్ల సుమారు రూ. 3500 కోట్ల అదనపు భారం కోల్ ఇండియాపై పడనున్నదని తెలిపారు. కార్మికుల సంక్షేమ పథకాలు, సెలవులు (ప్లే డే), పబ్లిక్ హాలిడేలు తదితర అంశాలపై కోతలు విధించడం ఆందోళనకరమని హెచ్చరించినారు. కార్మికుల వేతన సవరణ సమయంలో కంపెనీ ఆర్థిక పరిస్థితులపై విస్తృతమైన ప్రజెంటేషన్లు ఇస్తున్న యాజమాన్యం, అధికారుల వేతన సవరణ విషయంలో మాత్రం ఏకపక్షంగా ఉదారంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఈ సమావేశాలలో ప్రధాన సమస్యలపై తీర్మానాలు చేయబడ్డాయి.ముఖ్యంగా, 1.7.2026 కోల్ ఇండియా మరియు సింగరేణి బొగ్గు గని కార్మికులకు 12వ వేతన సవరణ ప్రారంభం అవుతుందని కానీ ×12వ వేజ్ బోర్డు జేబీ సీసీఐ కమిటీ ఏర్పాటు కోసం ఇప్పటివరకు కోల్ ఇండియా యాజమాన్యం నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంపై అఖిల భారత ఖదాన్ మజ్దూర్ సంఘ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిందని, యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకురావడానికి దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో ద్వారా సమావేశాలు/పిట్ సమావేశాలు మరియు కార్యాలయ స్థాయిలో ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆగస్టు 28న బిఎంఎస్ కార్యకర్తలు సమాజ సహకారంతో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని తీర్మానించారు. విలేకరుల సమావేశంలో యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి, మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి,ఆకుల హరిణ్,తాట్ల లక్ష్మయ్య, ఎల్లావుల కోటయ్య, తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్ర ప్రసాద్, సురేష్, సమ్మయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి లో ఎల్ఈడి వీధిదీపాల బిగింపు

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం జూలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జూలపల్లి సర్పంచ్ పోలుదాసరి వనిత సాయికుమార్ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలో ఎల్ఈడి వీధి దీపాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం రాజమహేందర్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## కుల వ్యవస్థను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కృషి టీఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్

**ఎడపల్లి ఏప్రిల్ 11 ( జనంసాక్షి ) :**
సమాజంలో పేరుకుపోయిన కుల వ్యవస్థను రూపుమాపేందుకు జ్యోతిరావు పూలే కృషి అభినందనీయమని ఆయన చొరవతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు గల్లా సురేష్ మహాజన్ స్పష్టం చేశారు. శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం, టిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవైఎస్ అధ్యక్షుడు మోహన్, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ లోకల్ ఫోర్స్ (టిఎల్ఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, ఈ దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు మొట్టమొదటిగా విద్యను అందించిన మహానీయులు మహాత్మ పూలే అన్నారు.ఈ బహుజన సమాజమే తమ కుటుంబంగా భావించిన గొప్ప పుణ్య దంపతులని, ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలంగాణ లోకల్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని, మహాత్మ పూలే దంపతులకు సేవలను గుర్తించి వారి జయంతుల సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంను ప్రకటించాలన్నారు. అలాగే ప్రతీ పాఠశాలలో సరస్వతి విగ్రహం కాకుండా ప్రత్యక్షంగా మనకు విద్యను అందించిన చదువుల తల్లి సావిత్రి భాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడంతో పాటు వారి జయంతులను టీచర్స్ డే గా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం ప్రతినిధులు లండన్ గంగాధర్, వార్డ్ నెంబర్ సాయి చిరు, ఉపాధ్యక్షుడు నాగరాజ్, టీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ఆకాష్, గోవర్ధన్, శివ, సాయి, విష్ణు, జోగ్గరి నరేందర్, మోహన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దావూర్ రత్నాకర్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు నవీన్, గోపి, కాంగ్రెస్ కిసాన్ కేత్ అధ్యక్షుడు ప్రసాద్, ప్రతాపరెడ్డి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే ను నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక మహాత్మ జ్యోతి రావ్ రావ్ పూలే విగ్రహానికి పులా మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నగర అధ్యక్ష,ప్రధానకార్యదర్శి అబ్దుల్ కరీం,శనిగరపు చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ



సామాజిక విప్లవ కారుడు సంఘ సంస్కర్త, మహిళా విద్యా ఉద్యమ పితామహుడు, కుల వివక్ష వ్యతిరేకి తన జీవితాంతం పోరాటం చేసిన మహా మనిషి, మహాత్మలకే మహాత్మ అని వారు కొనియాడారు.పూలే, 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో జన్మించారు. ఆయన సమానత్వం, విద్య మరియు సామాజిక న్యాయం కోసం చేసిన కృషిని నేటిసామజికనికి తెలియ జేయవలిసిన అవసరం ప్రభుత్వం పై ఉందన్నారు.మహిళలకు, అణగారిన వర్గాలకు దళితులు, మాలీలకు విద్యను అందించేందుకు సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి కృషి చేశారు.కుల వివక్షను రూపుమాపడానికి, సత్యశోధక్ సమాజ్ స్థాపించారు. సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాన్ని గుర్తించి, ప్రజలు ఆయనకు "మహాత్మా" అని గౌరవించారు. ఆయన రచనలు, అంటరానితనం నిర్మూలనకు, మహిళా సాధికారతకు మార్గదర్శకం అని వారు గుర్తు చేశారు.పూలే జయంతి సందర్భంగా అసమానతలేని సమాజం కోసం యువత, ప్రజలందరూ పోరాడాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రముఖ కవి,భౌతికవాది"మలయశ్రీ"కి చివరి వీడ్కోలు

## నివాళులర్పించిన ప్రముఖ కవులు, రచయితలు

సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 11 ( జనంసాక్షి)

పూర్వ కరీంనగర్ జిల్లా సాహిత్య చరిత్ర కారుడు, శతాధిక గ్రంథకర్త, భౌతిక వాది అయిన ప్రముఖ కవి మలయశ్రీ మృతి చెందడం పట్ల సిరిసిల్ల జిల్లాకు చెందిన పలువురు కవులు సంతాపం ప్రకటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత తెలంగాణ రచయితల వేదిక అధ్యక్షులు, దాశరథ రంగాచార్య అవార్డు గ్రహీత జూకంటి జగన్నాథం మాట్లాడుతూ ఆయన మతాలకు ప్రాధాన్యత నివ్వకుండా నాస్తిక వాదిగా కడవరకూ ఉండిపోయారని, ఆయన రచించిన "శాంతి పథం" 1974లో ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకంగా ఎంపికైందని, 1991లో ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయుడిగా పురస్కారం పొందారని తెలిపారు. ఆయన కోరుట్లలో ఎక్కువ కాలంగా పనిచేశారని వివరించారు. ఆయన మృతి చెందడం సాహితీ లోకానికి తీరని లోటని అన్నారు. ఆయన చివరి వీడుకోలు పలకడానికి ఆయన స్వగృహానికి చేరుకుని పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రంగినేని మోహన్ రావు, జిల్లా కవులు పత్తిపాక మోహన్, ఆడెపు లక్ష్మణ్, ఎలగొండ రవి, కోడం నారాయణ, జనపాల శంకరయ్య, ఎలగొండ రవి, దూడం గణేష్, గెంట్యాల భూమేష్, టీవీ నారాయణ, మడూరి అనిత, శ్రీమతి, పెద్దింటి అశోక్ కుమార్, బూర దేవానందం గుండెల్లి వంశీ ఈడెపు సౌమ్య తదితరులు నివాళులర్పించారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మల్యాల ఏప్రిల్ 11 (జనంసాక్షి)

మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద శనివారం డా బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.డా బిఆర్ అంబేద్కర్ జయంతి ఆహ్వాన పత్రమును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పూడూరు గంగస్వామి, సురేష్, వంశవర్ధన్,రవి,తిరుపతి,సర్పంచుల చెవులమద్ది శ్రీనివాస్, దారం ఆదిరెడ్డి నాయకులు బొట్ల ప్రసాద్, బత్తిని శ్రీనివాస్,మ్యక లక్ష్మణ్,అల్లూరి రాజేశ్వర్ రెడ్డి,తాళ్ల హరినాథ్ పలువురు పాల్గొన్నారు.

## లొంక కేసారంలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

రామగిరి, (జనంసాక్షి)



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని లొంకా కేసారం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం ఐటీ పరిశ్రమల శాఖమంత్రి శ్రీధర్ బాబు రూ. 10 లక్షలు నిధులు మంజూరు చేయించారు. కాగా శనివారం గ్రామ సర్పంచ్ వీరగోని రమాదేవి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సి.సి రోడ్డు పనులను మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ రంగు వనిత రాజబాబు, వార్డ్ మెంబర్స్ ఇరుగురాల నగేష్, ప్రణీత్ , నమని సారయ్య, ఎండి. సుభాన్, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య, రామగిరి మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు కండె పోషం, మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కల్దుర్కిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

బోధన్, ఏప్రిల్ 11 ( జనంసాక్షి ) :



బోధన్ మండలం కల్దుర్కి సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీల శంకర్ చీల శంకర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బోధన్ బోధన్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సహకార సంఘాలలో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మేరకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. దళారుల బారిన పడకుండా ప్రభుత్వం అందిస్తున్న కనీస మద్దతు ధరను రైతులు పొందాలని వారు కోరారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభమైనప్పటికీ మూడు రోజుల తర్వాత అలాట్మెంట్ వస్తుందని అందువల్ల రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. అయితే మొక్కజొన్న పంటకు ప్రభుత్వం ఎకరంకు కేవలం 20 క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తుందని అందువల్ల దానిని 35 క్వింటాలు వరకు పెంచాలని రైతులు కోరారు. అలాగే బయోమెట్రిక్ విధానాన్ని తొలగించి మునుపటి విధానాన్ని కొనసాగించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి శ్రీనివాస్ చారి, మాజీ సహకార సంఘం చైర్మన్ గింజుపల్లి శరత్ రెడ్డి, కల్దుర్కి సర్పంచ్ జొన్నల నరేందర్ రెడ్డి, కుమ్మన్ పల్లి సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, ప్రకాష్ పటేల్, గణపతి రెడ్డి, సంజీవ్ రెడ్డి, కౌన్సిలర్ అంకు దాము, ఖండ్ గావ్ సర్పంచ్ సునీత, నరేందర్ రెడ్డి, ఏఈవోలు సాయి, ముజమ్మిల్, శుభం, నరేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



## కామారెడ్డి ప్రగతి పథంలో మరో ముందడుగు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 11 (జనంసాక్షి)

కామారెడ్డి ప్రగతి పథంలో మరో అడుగుగు పడింది. మున్సిపాలిటీ పరిధిలోని 39, 40 వార్డుల్లో అభివృద్ధి పనులకు షబ్బీర్ అలీ శంకుస్థాపన చేశారు.కామారెడ్డి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు.శనివారం ఆయన పట్టణంలోని 39 మరియు 40వ వార్డులలో పలు నూతన సిసి రోడ్లు మరియు ఇతర మౌలిక వసతుల కల్పన పనులకు శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లా డుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రతి గల్లీలోనూ నాణ్యమైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ఉండేలా ప్రణాళికలు రూపొందించామని, 39, 40 వార్డుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామని, ప్రజల ముంగిటకే అభివృద్ధిని తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.కేవలం మౌలిక సదుపాయాలే కాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా చూస్తున్నామని ఆయన వివరించారు.మాటల ప్రభుత్వం కాదు.ఇది చేతల ప్రభుత్వం. కామారెడ్డి ప్రజల కష్టాలను తీర్చే బాధ్యత మాది కామారెడ్డి నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ఆశయమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరంకామారెడ్డి పట్టణంలోని లక్ష్మీదేవి గార్డెన్ లో ఏర్పాటు చేసిన శ్రీనిధి గ్రూప్ ఆఫ్ కాలెజెస్ వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారికి పట్టాలు అందించారు,వారు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు అనంతరం వివిధ గ్రూపు లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారినీ అభినందించారుఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటుంది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్ద ఉంచుకొని పర్యవేక్షిస్తున్నారు.గత పది సంవత్సరాల్లో విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిపోయింది స్కాలర్షిప్స్ లేవు ఫీజు రియంబర్స్మెంట్ లేదు బి ఆర్ ఎస్ హయాంలో 3500 కోట్లు ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి పెట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం విడతల వారీగా విడుదల చేస్తూ విద్యావ్యవస్థ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తున్నాం నియోజకవర్గానికి ఒకటి 25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు 70 వేల ఉద్యోగాలు ఇచ్చాం.కామారెడ్డి శ్రీనిధి గ్రూప్ ఆఫ్ కాలెజెస్ విద్యార్థులు మన కామారెడ్డి పేరును ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేయాలిఐపీఎస్ ఐఏఎస్ లాంటి ఉద్యోగాలు సాధించి కామారెడ్డి పేరును నిలబెట్టాలి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ కేటాయించడం జరిగింది కామారెడ్డిని స్టడీ హబ్ గా ఏర్పాటుకు నా వంతు కృషి చేస్తానన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు విజయవంతం

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 ( జనం సాక్షి)

మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాలు కరీంనగర్ పట్టణంలోని జ్యోతి బాపూలే గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జ్యోతి బాపూలే బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గోడిశల రమేశ్ గౌడ్ మాట్లాడుతూ, జ్యోతి బాపూలే గ్రౌండ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జ్యోతి బాపూలే బీసీ సంక్షేమ సంఘం నాయకులు, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు, ఉద్యమ కారుల ఫోరం కరీంనగర్ నగర అధ్యక్షులు గోడిశల రమేశ్ గౌడ్, ఉమ్మడి కరీంనగర్ ఉద్యమ కారుల ఫోరం అధ్యక్షులు జీవిఎస్ ఆనంద్, ఉత్తర తెలంగాణ మహిళా అధ్యక్షురాలు ఐల ప్రసన్న, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కడారి ఐలయ్య, జిల్లా అధ్యక్షులు వంగ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పగిడిమర్రి సోలమన్ శనివారం డా. బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వేసవికాలం నేపథ్యంలో ప్రయాణి కులకు కల్పించిన మంచినీటి వసతి, ఫ్రీ మరియు పెయిడ్ టాయిలెట్ల పరిశుభ్రతను పరిశీలించారు. సిబ్బందికి పంపిణీ చేసిన వేసవి జాగ్రత్తల కరపత్రాన్ని కూడా పరిశీలించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని బస్ స్టేషన్ సూపర్వైజర్ రామకృష్ణకు సూచనలు చేశారు.

## కరీంనగర్ బస్ స్టేషన్‌లో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 ( జనం సాక్షి )

డా? బి.ఆర్. అంబేడ్కర్ బస్ స్టేషన్ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్ స్టేషన్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పగిడిమర్రి సోలమన్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కుల వివక్షతకు వ్యతి రేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తగా పూలే సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజనల్ మేనేజర్ (ఆప రేషన్స్) ఎస్. భూపతిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యదర్శి కె. యుగంధర్ రెడ్డి, పర్సనల్ ఆఫీసర్ ఎం. పంపత్ కుమార్, సూపర్వైజర్లు బి. సత్తయ్య, ఎన్. శ్రీనివాస్, సత్యం, దొంత రాజయ్య, టీఎస్ఆర్టీసీ ఎస్సి, ఎస్టి వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, జోనల్, రీజనల్ కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది , బస్ స్టేషన్ సిబ్బంది పాల్గొని పూలేకు నివాళులు అర్పించారు.



## కాల్వకు మరమ్మతులు చేపట్టిన సర్పంచ్



**ముత్తారం ఏప్రిల్ 11(జనంసాక్షి)**

ముత్తారం మండలం సీతంపల్లె రైతులు ఎస్ఆర్ఎస్పి కాలువ నుండి పిల్ల కాలువ ద్వారా పంట పొలాలకు వచ్చే సాగునీరు చెత్తాచెదారం పేరుకుపోవడంతో సాగునీరు అందక అనేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని గ్రామ రైతులు స్థానిక సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం దృష్టికి తీసుకువెళ్లడంతో స్పందించిన సర్పంచ్ తమ స్వంత ఖర్చులతో శనివారం ఎస్ఆర్ఎస్పి కాల్వలో ఉన్న చెత్తాచెదారాన్ని జేసీపీతో తవ్వక పనులను చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని అన్నారు.రైతులు సాగునీరు అందక పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సొంత ఖర్చులతో రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే పంటలకు నిరంతరం సాగునీరు అందించే విధంగా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతుల సమస్యలు పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## ఆలయంలో దొంగతనానికి విఫల యత్నం సీసీ కెమెరా భయంతో పరార్

**బాన్సువాడ ఏప్రిల్ 11( జనం సాక్షి)**




బాన్సువాడ పట్టణంలోని బేతాళ స్వామి కాలనీలో ఉన్న నల్ల పోచమ్మ ఆలయంలో దొంగతనానికి ఓ వ్యక్తి ప్రయత్నించిన ఘటన చోటుచేసుకుంది. గర్భగుడికి మూడంచెల భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయబడినందున, హుండీ తాళం పగలగొట్టి డబ్బులను దొంగిలించే ప్రయత్నం విఫలమైంది. ఆలయం సీసీ కెమెరా పర్యవేక్షణలో ఉందని గుర్తించిన దొంగ అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఆలయ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు.

## బాన్సువాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**బాన్సువాడ ఏప్రిల్ 11 (జనంసాక్షి)**

బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ, మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా విస్తరణ కోసం చేసిన సేవలు అమూల్యమని తెలిపారు. ముఖ్యంగా మహిళల విద్యకు ఆయన చేసిన కృషి భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని, ప్రతి విద్యార్థి జ్యోతిబాపూలే ఆశయాలను అనుసరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు పిట్ల శ్రీధర్, ఎజాస్, దాసరి శ్రీనివాస్, బాన్సువాడ యువ నాయకులు కాసుల రోహిత్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఖాలేక్, హకీమ్, లాయఖ్, అధ్యాపకులు స్వరూప్, జూనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొని జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు జ్యోతిబాపూలే జీవితం, సేవలపై ప్రసంగాలు చేసి ఆయన ఆశయాలను కొనియాడారు. కళాశాల ప్రాంగణంలో ప్రేరణాత్మక వాతావరణం నెలకొని, సమాజంలో సమానత్వం మరియు విద్యా ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించారు.





## హిందూ సమ్మేళనం కోసం నిర్వహణ సమితి ఏర్పాటు

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11(జనం సాక్షి)**

కరీంనగర్ లో ఈ నెల 27న కాపువాడ బస్తీలో నిర్వహించనున్న హిందూ సమ్మేళనం కార్యక్రమం నేపథ్యంలో, నిర్వహణ సమితిని ఎంపిక చేశారు. కాపువాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా సమితి గౌరవ అధ్యక్షులుగా యాంసాని అశోక్, అధ్యక్షులుగా ధనపురి సాగర్, కార్యదర్శిగా మ్యాడం కిరణ్, కోశాధికారిగా రావికంటి సత్యనారాయణలను నియమించారు. అలాగే ఇతర సభ్యులను కూడా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, సమాజంలో సామాజిక సామరస్యాన్ని పెంపొందించడం, కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం, స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, దేశభక్తి భావాలను పెంపొందించడం హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. స్వధర్మంపై అంకితభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించడం ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బస్తీకి చెందిన వివిధ కుల సంఘాల పెద్దలు, బీజేపీ నాయకులు, అలాగే వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ నిర్వహకులు ఈ వివరాలను తెలియజేశారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జయంతి

### బడుగుల భవిష్యత్తు కొరకు పూలే అలుపెరుగని పోరాటం చేశారు

### మండల అధ్యక్షులు మంద మహిపాల్

**నందిపేట్ ఏప్రిల్ 11(జనంసాక్షి)**

మమమమమమమమమమ మండల కేంద్ర నంది విగ్రహం వద్ద శనివారం మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ.... మహాత్మ జ్యోతిబాపూలే అట్టడుగు వర్గాల అభివృద్ధి కొరకు ఎనలేని కృషి చేశారని, ఆనాడు అంటరానితనం అనే సంస్కృతి విర్రవీగుతుండేదని, అటువంటి వికృత సంస్కృతితో అనగారిన వర్గాలు విద్యకు అభివృద్ధికి సామాజిక న్యాయానికి నోచుకునే పరిస్థితి లేదని, మహిళలకు పూర్తిగా విద్యను దూరం చేసిన సమయంలో సహచరిణి సావిత్రిబాయి పూలే తో కలిసి ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాలకు విద్యా, అభివృద్ధి, నైతిక గుర్తింపు లాంటివి సంపాదించి పెట్టిన మహనీయుడని కొనియాడారు. కిసాన్ కాంగ్రెస్ రైతు నాయకులు దమ్మాయి శ్రీను, తమ్మల దేవేందర్, మైనార్టీ నాయకులు యూసుఫ్, యువ నాయకులు పీరాయి నాగరాజ్, రాందేవ్ శ్రీనివాస్ ప్రవీణ్, గాదె నరసయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## కుల వివక్ష అంటరానితనంపై ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే..

- పూలే ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- సుందరగిరి,ఉల్లంపల్లి గ్రామాల్లో ఘనంగా పూలే 199వ జయంతి వేడుకలు

**చిగురుమామిడి ఏప్రిల్11 (జనంసాక్షి):**





సమాజంలో కుల వివక్ష,అంటరానితనంపై ఉద్యమించి,బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమించిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి,సుందరగిరి గ్రామాల్లో మహాత్మా జ్యోతిరావ్ పూలే 199వ జయంతి ఉత్సవాలను ఆయా గ్రామాల సర్పంచ్ లు జంగ శిరీష వెంకటరమణారెడ్డి,అలువల శంకర్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి వారు చేసిన సేవలను గుర్తు చేశారు.జ్యోతిరావు పూలే అణగారిన వర్గాల అభ్యున్నతికి,మహిళా విద్య ప్రోత్సాహానికి చేసిన కృషిని వివరించారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ ముద్దసాని రమేష్,ఎస్సై పృథ్వీధర్ గౌడ్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,కొంకట మౌనిక,ఉపసర్పంచ్ లు మెడబోయిన రాజు,కానవేని జితేందర్,మాజీ జెడ్పిటిసి గీకురు రవీందర్,మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు సాంబారి కొమురయ్య,కాంగ్రెస్ నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్,ఎలగందుల లక్ష్మణ్,బడుకోలు దేవేందర్ రెడ్డి,పోటు మల్లారెడ్డి,గ్రామపంచాయతీ కార్యదర్శులు గొల్లేని సంపత్,జ్యోతి,పలువురు వార్డు సభ్యులు,నాయకులు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ కథలాపూర్ మండలకేంద్రనికి చెందిన ఏం.ఏ.జాన్

**కథలాపూర్, ఏప్రిల్ 11(జనంసాక్షి)**



కథలాపూర్ మండలకేంద్రనికి చెందిన ఏం.ఏ.జాన్ ఇటీవల ప్రకటించిన మహాసర్బ్ నర్సింగ్ ఆఫీసర్ ఫలితాలలో బీసీ కేటగిరీలో స్టేట్ మొదటి ర్యాంకు, ఓపెన్ లో 239 ర్యాంకు ఎం ఏ జాన్ సాధించి ఎం ఎన్ జే ఐ ఓ క్యాన్సర్ హాస్పిటల్లో నర్సింగ్ ఆఫీసర్గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మనం స్కూల్ చైర్మన్ కిషన్ వల్ల అబ్బాయి ఈ ర్యాంక్ సాధించిన సందర్భంగా మనం స్కూల్ చైర్మన్ కిషన్ మాట్లాడుతూ యువత చదువుతో రాణించినప్పుడే తండ్రికి గర్వకారణం అని, ప్రతి ఒక్క విద్యార్థి చదువు పట్ల ఆసక్తి చూపాలని అప్పుడే విజయాలు తన సొంతం అవుతాయని అన్నారు. ప్రస్తుత యువత గంజాయికి బానిసలు అవుతున్నారని వాటి నుండి దూరంగా ఉండి ప్రయోజకులు కావాలని పిలుపు నిచ్చారు. జాన్ ఇటీవల నర్సింగులో ప్రతిభ చూపడం గర్వించదగ్గ విషయమని అన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు

**ముత్తారం ఏప్రిల్ 11(జనంసాక్షి)**



ముత్తారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.శానివారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ..స్త్రీ విద్య, సమాజిక న్యాయం కోసం పూలే దంపతులు ఎంతో కృషి చేశారన్నారు.ఆ మహనీయుల స్ఫూర్తితో యువత ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాజబాబు,నరేన్ సాయి,సీనియర్ అసిస్టెంట్ సందీప్,జిపివోలు సొతకు భాస్కర్, శారద,కరుణాకర్, కుమారస్వామి,సదయ్య,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జిఎం కార్యాలయ ఆవరణలో మహత్మ జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు



**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక జిఎం కార్యాలయం ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్ హాజరై కేక్ కట్ చేసి, మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు, పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఆలాగే బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అద్వర్యంలో ఆర్జీ.1 ఏరియాలోని అన్ని జిడికె,1,3 2 2ఎ, 11 ఇంక్లైన్ గనులు ఓసి-5, అన్ని డిపార్ట్ మెంట్ లలో మహాత్మా జ్యోతీబా పూలె జయంతిని వేడుకలు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడె?న జ్యోతీబా పూలే గోవిందరావ్ పూలే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలోని మాలి కులానికి చెందిన కుటుంబంలో 1827 ఏప్రిల్ 11న జన్మించాడని, వెనుకబడిన, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పూలే చేసిన కృషిని స్పూర్తిగా తీసుకుని ఆయన ఆశయాల సాధనకై బీసీలు ఐఖ్యంగా ఉండాలని తెలిపారు. జ్యోతీబా పూలే చేసిన సామాజిక సేవకు గుర్తుగా ప్రజలు 'మహాత్మా' అని పిలుచుకుంటారని అణగారిన వర్గాలకు, మహిళలకు చదువు అందేది కాదన్నారు. విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని ఆయన నమ్మారు. 1848లో పుణేలో బాలికల కోసం భారతదేశంలోనే మొదటి పాఠశాలను ప్రారంభించారు. తన భార్య సావిత్రీబాయిని చదివించి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారు. జ్యోతిభా పూలే కేవలం మాటలకే పరిమితం కాకుండా, సమాజంలో అంటరానితనం తొలగించడానికి తన ఇంట్లోని మంచి నీళ్ల ట్యాంకును కూడా అందరికీ అందుబాటులోకి తెచ్చారని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులకు జ్యోతిభా పూలే ఒక గొప్ప ప్రేరణ. తను 1890, నవంబర్ 28న ఆయన మరణించినా, ఆయన ఆశయాలు నేటికీ ఎంతో మందికి మార్గదర్శకంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ.1 ఏరియా ఇంచార్జి జి.యం కె. చంద్రశేఖర్, విశిష్ట అతిథిగా ఆర్జీ రీజియన్ క్వాలిటి జియం సుజోయ్ మజుందర్, బిసి లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్, ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య, బిసి ఒ ఓబిసి సెక్రటరి బత్తుల పోషం, ఏజంట్ చిలుక శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రామమోహనరావు, ఓసి.5 ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు దేవులపల్లి రాజేందర్, పెంచాలా తిరుపతి, దీటి చంద్రమౌళి, అధికారుల సంఘం ప్రతినిధి కోలా మల్లేష్, డివై.పియం నాగుల వేణు, జియం ఆఫీస్ ఎఐటియుసి ప్రతినిధి ఇజ్జగిరి రాజు, సీనియర్ పిఓ శ్రావణ్ కుమార్, పిఓఏ పూట్ల దేవాచారి, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.



## మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్

**సైదాపూర్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)**
సైదాపూర్ మండల కేంద్రంలోని గోడిశాలా గ్రామంలో శనివారం రోజున మార్కుఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ మాట్లాడతూ పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా, మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సైదుపూర్ మండల మక్కల రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా మార్కుఫెడ్ ద్వారా మక్కల కొనుగోలు కేంద్రన్ని ఇక్కడ ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా మక్కల అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందవలెను అని అదేవిధంగా ఇక్కడ మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు గాను సైదాపూర్ మండల రైతుల తరుపున మరియు పాలక వర్గం తరుపున మంత్రికీ కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ నాదేళ్ల రాజ్ కుమార్ ప్రజా ప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 ( జనం సాక్షి )**
సామాజిక ఉద్యమాల పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని వ్యవసాయ కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు పేర్కొన్నారు. పూలే 199వ జయంతి సందర్భంగా కోతి రాంపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వడ్ల రాజు మాట్లాడుతూ, స్త్రీ విద్యాభివృద్ధికి, ముఖ్యంగా తక్కువ కులాల బాలికల విద్య కోసం పూలే చేసిన కృషి అపారమని తెలిపారు. సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి కులరహిత సమాజ నిర్మాణం కోసం ఆయన నిరంతరం పోరాడారని అన్నారు. వితంతువుల సంక్షేమం కోసం ప్రత్యేక గృహాలను ఏర్పాటు చేసి, వారి పునర్వివాహాలను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో గొప్ప మార్పులకు దారితీశారని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి అజయ్, ఉపాధ్యక్షులు రాయికంటి శ్రీనివాస్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు

కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 ( జనం సాక్షి )
భారత సామాజిక సంస్కరణల పితామహుడు మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి సందర్భంగా శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని శాతవాహన యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన మహాత్మా పూలే విగ్రహానికి మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ, మహాత్మా పూలే భారత సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడని కొనియాడారు. విద్య, సమానత్వం, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. ముఖ్యంగా బాలికల విద్యను ప్రోత్సహించడంలో ఆయన చూపిన దూరదృష్టి నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు, అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులు పొందేలా కృషి చేయాలని పూలే చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన ఆలోచనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని, సామాజిక న్యాయం సాధనలో మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా పూలేకు నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా పూలే జీవిత విశేషాలు, ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ పలువురు ప్రసంగించారు. మొత్తంగా, మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు కరీంనగర్‌లో భావోద్వేగభరితంగా, ఘనంగా జరిగాయి.



## అంబేద్కర్ జయంతి వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 ( జనం సాక్షి)**
కరీంనగర్: భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను శనివారం నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ, డా. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమానత్వం, న్యాయం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. యువత అంబేద్కర్ ఆలోచనలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు, కాడే శంకర్, గంటల రేణుక, భైరం కుమార్, నిజంపేట శ్రీనివాస్, జక్కుల బాబు, అలాగే మాజీ కార్పొరేటర్లు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

## మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలి న్యాయవాది ఉమా మహేష్

**జనం సాక్షి రాయికల్ :**



మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు. శనివారం జగిత్యాల పట్టణంలోని నాయుడు చౌరస్తా వద్ద గల తన కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా పూలమాల వేసినివాళి అర్పించారు. అనంతరం ఉమా మహేష్ మాట్లాడుతూ అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు పూలే కృషి చేసాడని అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను , ఆలోచనలను ,పోరాట స్పూర్తిని యువత కొనసాగించాలని న్యాయవాది ఉమా మహేష్ పిలుపునిచ్చారు.

## మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

**ముస్తాబాద్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)**
మహిళా సాధికారత మరియు బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించిన , సమాజంలో విద్యావేత్తగా, సంఘ సంస్కర్తగా పూలే చేసిన సేవలు వెలకట్టలేనివని పేర్కొన్నారు. భావితరాలకు ఆయన గొప్పతనాన్ని చాటిచెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, బీసీ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలనే లక్ష్యంతో పూలే పేరు మీద విదేశీ విద్యా స్కాలర్షిప్‌లను కూడా కేసీఆర్ సర్కార్ అందజేసి గౌరవించిందని ఆయన తన ఎక్స్ పోస్ట్ లో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎస్సీ ఎస్టీ నాయకులు కుల సంఘాల




బంధువులు వివిధ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలు ఇక వాట్సాప్‌లో మీసేవ సేవల విస్తరణ




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 11 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ సేవల విస్తరణలో మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర ఐటీఈడసీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రారంభమైన మీసేవ వాట్సాప్/చాట్‌బాట్ సేవలు వేగంగా ప్రజాదరణ పొందుతూ, ప్రస్తుతం 580కి పైగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నాయి. ఈ క్రమంలో, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులకు శుభవార్త అందింది. ఏప్రిల్ 12, 2026 నుంచి విద్యార్థులు తమ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా సులభంగా పొందగలరు. పోర్టల్‌లో లాగిన్ అవ్వడం లేదా మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఇంట్లోనే ఫలితాలు తెలుసుకునే సౌకర్యం కల్పించారు. ఇప్పటికే ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఇంటర్, ఎస్సెస్సీ హాల్ టికెట్లు ఉచితంగా పొందారు. తాజా ఫలితాల సేవతో విద్యార్థులకు మరింత సౌలభ్యం కలగనుంది.

**వాట్సాప్ ద్వారా ఫలితాలు తెలుసుకునే విధానం:**
ముందుగా 8096958096 నంబర్‌ను "MeeSeva Telangana"గా సేవ్ చేసుకోవాలి
వాట్సాప్‌లో "Hi" అని మెసేజ్ పంపాలి.
"BIE Exam Result" ఎంపికను సెలెక్ట్ చేయాలి
రోల్ నంబర్, సంవత్సరం (1వ/2వ), స్ట్రీమ్ (జనరల్/వొకేషనల్) నమోదు చేయాలి
సబ్మిట్ చేస్తే ఫలితం వెంటనే అందుతుంది
ఈ సందర్భంగా మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మీసేవ వాట్సాప్ సేవలు కేవలం సౌకర్యం మాత్రమే కాకుండా, ప్రజలకు దగ్గరగా పరిపాలనను తీసుకువచ్చే కీలక వేదికగా మారిందన్నారు. డిజిటల్ సాంకేతికత ద్వారా ప్రజా సేవలను సులభతరం చేయడంలో తెలంగాణ ముందంజలో ఉందని పేర్కొన్నారు.



# ఘనంగా జ్యోతిబాపూలే జయంతి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ పసుల కృష్ణ ఆధ్వర్యంలో శనివారం జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహనీయులు ఉత్సవ కమిటీ, ప్రజాప్రతినిధులు, నాయకులు పూలే చిత్రపటానికి పుష్పాలు సమర్పించి పూలే సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పసుల కృష్ణ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే సమాజంలో విద్యా విస్తరణకు, ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేర బేగం, డిప్యూటి తహశీల్దార్ గోపాల్, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, మీసం రాజం, సర్పంచ్‌లు ఎనగందుల నర్సింలు, అందె సుబాష్, బాలరాజు నర్సాగౌడ్, దొమ్మాటి నర్సయ్య, షేక్ గౌస్, బండారి బాల్‌రెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్, ఖానాపూర్ లక్ష్మణ్ మాదిగ, గుర్రాల రాజిరెడ్డి, ఎరుపుల శ్రీనివాస్, నంది కిషన్, వడ్నాల బాలయ్య, రోడ్డు రామచంద్రం, దండు శ్రీనివాస్,ఎడ్ల రాజ్‌కుమార్, దుంపెన జనార్ధన్, పందిళ్ల లింగగౌడ్, సంకూరి శంకర్, ముక్క శంకర్‌లు పాల్గొన్నారు.



# మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు

**సైదాపూర్ ఏప్రిల్ 11 (జనం సాక్షి)**
మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో శనివారం రోజున మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో సైదాపూర్ మండల కేంద్రంలో మహనీయునికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ కరీంనగర్ జిల్లా నాయకులు మొలుగూరి భూపతి విలేకరులతో మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1848 లో పూణే లోని బిడే వాడలో మొదటి పాఠశాలను ప్రారంభించారు బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు మరీ ముఖ్యంగా మహిళలకు విద్యా అవకాశాలను కల్పించేందుకు తన సతీమణి సావిత్రిబాయి పూలే కి చదువును బోధించి దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దాడు. సతీసగమనం, కులవ్యక్షత, అంటరానితనం మొదలగు వివిధ ప్రజా పోరాటాలు చేశారు. 1873 సెప్టెంబర్ 24 నాడు సత్యశోధిక సమాజ్ స్థాపించారు. ఆనాటి సమాజంలో జరుగుతున్నటువంటి అంటరానితనం, కులవ్యక్షితపై గులాంగిరి అనే పుస్తకాన్ని రచించడం జరిగింది. సమ సమాజ నిర్మాణం కోసం అనునిత్యం పోరాటం చేస్తూ, తన కుటుంబ జీవితాన్ని కూడా త్యాగం చేయడం జరిగింది. అటువంటి గొప్ప నాయకుల్ని మనం ఈరోజు వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండల నాయకులు తిప్పారపు మాజీ ఎంపీపీ పొడిసెట్టి వెంకట రాజం, సైదాపూర్ ఉప సర్పంచ్ నవీన్ కుమార్ గౌడ్, సైదాపూర్ గ్రామ వార్డు సభ్యుడు పొడి శెట్టి అజయ్, సామాజిక కార్యకర్త గాదపాక కుమార్ రాజా,కాసర్ల రమేష్, తోడేటి శ్రీధర్, తిప్పారపు రాకేష్ బాబు, తునికి దేవేందర్, కవంపల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

**జనం సాక్షి రాయికల్ :**
ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా బడిబాట కార్యక్రమంలో భాగంగా నేడు ZPHS అల్లిపూర్ ప్రధానో పాధ్యాయులు కిరణ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, జఖూ అయోధ్య, ఉప్పుమాడుగు, అల్లిపూర్ గడికోట పాఠశాలలను, అల్లిపూర్ గ్రామ మహిళా సంఘ సభ్యులను కలిసి పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించా లని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మరియు మహిళా సంఘం ప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, శిక్షణ పొందిన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన బోధన అందు తుందని వివరించారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ బోధన సాగుతోందని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిల్లలందరినీ బడికి పంపే బాధ్యతను తల్లులు తీసుకోవాలని, గ్రామాల్లో 100% నమోదు సాధించా లని మహిళా సంఘం సభ్యులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ సిబ్బంది, మహిళా సంఘం నాయకులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏటిఎం ఎత్తుకెళ్లిన దొంగలు

## ఎత్తుకెళ్లిన ఏటిఎం బాక్స్‌ను అక్కపల్లి శివారులో పడేసిన దొంగలు

## సుమారు 6లక్షలు ఎత్తుకెళ్లిన దొంగలు

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎస్‌బిఐ ఏటిఎంను శుక్రవారం రాత్రి దొంగలు ఎత్తుకెళ్లి అక్కపల్లి గ్రామశివారులో ఏటిఎం బాక్సను పగులగొట్టి అందులో ఉన్న సుమారు 6లక్షల రూపాయలు దోచుకెళ్లిన సంఘటన మండలంలో ఆశ్చర్యానికి గురిచేసింది. పాత బస్టాండ్‌లోని పెట్రోల్ బంక్ ప్రక్కన సిరిసిల్ల - కామారెడ్డి ప్రధాన రహదారి ప్రక్కన గల ఇండియన్ ఓవర్ సిస్ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎస్‌బిఐ ఏటిఎం బ్యాక్స్‌ను వాహనంలో ఎత్తుకెళ్లారు. ఈ సంఘటనపై సంఘటన స్థలానికి జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే, సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి, స్థానిక సిఐ వెంకటేష్, ఎస్‌ఐ రాహుల్‌రెడ్డిలు పరిశీలించారు. సుమారు అందులో 6లక్షల రూపాయలు ఉన్నట్లు సమాచారం. క్లూస్ టీం వేలిముద్రలు సేకరించారు. సేక్యూరిటీ గార్డ్ లేకపోవడంతో చోరికి సులవైనట్లు పోలీసులు అనుమానించారు. గతంలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ ఏటిఏంలో సైతం దొంగలు చోరి చేశారు. అంతర్ రాష్ట్ర దొంగల ముఠా పనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఏటిఎం దొంగల కోసం గాలింపులు తీవ్రతరం చేయగా ఇదే మండలంలోని అక్కపల్లి గ్రామశివారులో ఏటిఎం బాక్స్ దొరికింది. కేసు నమోదు చేసుకొని పాత దొంగల వేలిముద్రలు పోలీసులు పరిశీలిస్తున్నారు.

# ఇది పేదల ప్రభుత్వం సొంతింటి కలు నెరవేర్చుతున్నాం..

## సిరిసిల్ల నియోజవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి

**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :**



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవాన్ని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేర బేగంతో కలిసి సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వామని సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా నెరవేరుస్తున్నారని అన్నారు. ఈ మండలానికి 151 ఇండ్లను ఇందిరమ్మ పథకం ద్వారా ఇచ్చామన్నారు. ఇప్పటికే ఈ మండలానికి 642 మంజూరు చేయగా వాటిలో రద్దయిన ఇండ్ల స్థానంలో మళ్లీ ఇచ్చామన్నారు. మే నెలలో రెండవ విడతలో ప్రతి పేదవాడి సొంతింటికలలను నెరవేరుస్తామని అన్నారు. ఉపాధి హామి నిధుల ద్వారా సిసి రోడ్లకు రెండు కోట్ల రూపాయలను మంజూరు చేస్తామన్నారు. ఈ మండలానికి 14 మహిళా శక్తి భవనాలను మంజూరు చేశామన్నారు. ఇంటి యజమానులకు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గుండాటి రామ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు చెన్ని బాబు, షేక్ గౌస్, మెండే శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# పీడిత జనోద్దరకుడు జ్యోతిరావుపూలే..



**గోదావరిఖని, జనంసాక్షి :** నిమ్న,బడుగు పీడిత జనోద్ధరకుడు జ్యోతిరావు పూలే అని బార్ అసోసియేషన్ అధ్యక్షులు బల్మూరి అమరేందర్ రావు అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199 వ జయంతి ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. అంటరినితనం,అస్పృశ్యత కు వ్యతిరేకంగా తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడన్నారు. దేశాన్ని చైతన్యపరిచి అభివృద్ధిపథంలో నిలిపిన ఘనత పూలేదని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇక్కడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కుడిది వెంకటేష్,ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ కమిటీ సభ్యులు ముచ్చకుర్తి కుమార్,గజ్జెల ప్రసన్న ,అసంపల్లి రవీందర్,ముక్కెర అంజలి,జవ్వాజి శ్రీనివాస్,చెలికల పద్మజ,షానవాజ్ ఖాన్,చిదిరాల రమేష్,దాట్ల కిరణ్ కుమార్,మార్కాపురి తిలక్,సీనియర్ న్యాయవాదులు పాత అశోక్,కిషన్ రావు,సి హెచ్ శైలజ ,పూర్మ శ్రీనివాస్ ,గొర్రె రమేష్,సంజయ్ కుమార్ తదితరులున్నారు.



## సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఊర పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి

**సుల్తానాబాద్,11(జనం సాక్షి):**
ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఊర పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయుటకు రూ. 8 కోట్ల 77 లక్షల 50 వేల నిధులు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మంత్రి శ్రీధర్ బాబు కు,ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు కు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,ఆధ్వర్యంలో, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద పాలాభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి ఈ నిధులు ఎంతో దోహదం చేస్తాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ప్రజల దాహార్తిని తీర్చే నానేస్తం



**ఎలిగేడు,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
ప్రజల దాహార్తిని తీర్చేందుకు నానేస్తం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎలిగేడు మండల కేంద్రంలో శనివారం నానేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎలిగేడు గ్రామపంచాయతీ సర్పంచ్ కప్పల ప్రవీణ్, ఉప సర్పంచ్ ముంజంపల్లి నరేష్ ల చేతుల మీదుగా ఈ ఉచిత నీటి వసతిని ప్రారంభించారు.వారు మాట్లాడుతూ మండల ప్రజల, ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు ముందుకు వచ్చిన ట్రస్ట్ ఔదార్యాన్ని ప్రశంసించారు. వేసవికాలంలో జలదానం ఎందరికో ఉపయోగపడుతుందని ఏర్పాటుకు ముందుకువచ్చిన ట్రస్ట్ అధ్యక్షులు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వీరగోని లక్ష్మీనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఉపాధ్యక్షులు కొత్తిరెడ్డి మల్లారెడ్డి, బాధ్యులు పల్లె వీరస్వామి,కట్ల సత్యనారాయణ,తీట్ల రమేష్, బి.అశోక్,అడ్డగుంట తిరుపతి,వార్డు సభ్యులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 11 (జనంసాక్షి) :**
జ్యోతిబాపూలే 199వ జయంతి వేడుకలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుల జయంతోత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు న్యాతరి ప్రభాకర్, న్యాయ సలహాదారులు కోడం అజయ్,గౌరవ సలహాదారులు న్యాతరి శ్రీనివాస్,ఫలితాలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సమాజంలోని వర్గాలు జ్ఞానాన్ని పొందేందుకు విద్య యొక్క ప్రాముఖ్యతను చాటి చెప్పేందుకు తమ యొక్క జీవితాలను ధారబోసి నేడు మహనీయులయ్యారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతోత్సవ కమిటీ ఉపాధ్యక్షులు చిలుక రాజేశం ఆరేపల్లి రాహుల్ ఆరేపల్లి రాకేష్ ప్రధాన కార్యదర్శి కన్నూరి ప్రభాకర్, ముఖ్య సలహాదారు మాజీ ఎంపీటీసీ సభ్యులు సంకేనపల్లి లక్ష్మణ్,మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సభ్యులు తిప్పారపు దయాకర్,ఆరేపల్లి ఇలా రావు,ఎనగందుల నాంపల్లి,గొర్రె వెంకటస్వామి, తాళ్లపల్లి లక్ష్మణ్,ఆరేపల్లి రాజేష్,తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక సమస్యలపై కార్మిక వర్గం పోరాడాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

**సుల్తానాబాద్,ఏప్రిల్ 11(జనంసాక్షి) :**
మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం, గోశాల పెద్దమ్మ గుడి వద్ద సిఐటియు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం భారత రాజ్యాంగం- సవాళ్లు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, కార్మిక వర్గం ఆర్థిక దోపిడికి వ్యతిరేకంగా పోరాడుతూనే సామాజిక అణిచివేత, దౌర్జన్యం పై పోరాడాలని పిలుపునిచ్చారు. సమాజంలోని కుల వివక్ష, లింగ వివక్ష అంశాలపై లోతుగా అధ్యయనం చేసి, ఆ సమస్యలను ఎదుర్కొంటున్న బాధితులకు అండగా నిలబడాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. అందుకే సిఐటియు రాష్ట్ర కమిటీ ఏప్రిల్ 6 నుండి 14 వరకు సామాజిక న్యాయ సాధన క్యాంపెయిన్ నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా సదస్సులు, సెమినార్లు నిర్వస్తున్నామని మహనీయుల వర్ధంతి,జయంతుల ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ ఆపరేటర్ల సంఘం అధ్యక్షులు తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, ఆపరేటర్ల సంఘం కార్యదర్శి నౌవుండ్ల బ్రహ్మచారి, బండారి స్వామి, శీను, తిరుపతి, ఓదెలు, స్వామి, శీను, రాము, హరీష్, రమేష్, ప్రశాంత్, మల్లేశం, రాజన్న, శంకర్, సంతు, దుర్గయ్య, సుధాకర్ రావు, ప్రసాద్, శ్రీధర్, సంపత్, లింగన్న, మహేందర్, రాజేశం, స్వామి, సతీష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖబ్రస్థాన్ స్థల కేటాయింపు ప్రొసిడింగ్ అందజేత



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 11, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ముస్లీం కులస్తుల ఖబ్రస్తాన్ నిండిపోవడంతో ముస్లీంలు మృతిచెందగా ఇబ్బందులు ఎదురవుతున్నందున ప్రభుత్వానికి, అధికారులకు విన్నవించుకోగా అధికారులు సర్వే నిర్వహించి శనివారం మార్కెట్ కమిటి చైర్‌పర్సన్ సాబేరా బేగం ప్రొసిడింగ్ కాపీని ముస్లీం కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా సాబేరా బేగం మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 800/పి లో దాదాపు 6 ఎకరాల అసైన్డ్ భూమి ఉండగా అందులో నుండి ఒక ఎకరం భూమి ఖబ్రస్థాన్‌కు కేటాయించండం జరిగిందన్నారు. అప్పటి జిల్లా కలెక్టర్ ప్రొసిడింగ్ ఈ 1/766/2025, జూన్ 9వ తేదీన ప్రొసిడింగ్ మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక తహశీల్దార్ ఆదేశాలమేరకు రెవెన్యూ అధికారులు ఆ స్థలానికి వెళ్లి సర్వే నిర్వహించి హద్దులు కేటాయించి ముస్లీం కమిటీకి అప్పగించడం జరిగింది. ఖబ్రాస్థాన్ మంజూరు చేయించిన అప్పటి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సిరిసిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, మండల తహశీల్దార్ సుజాత, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ గౌస్‌కు ముస్లీంలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ముస్లీం కమిటీ అధ్యక్షులు షాదుల్లా, గ్రామ అధ్యక్షులు జహంగీర్, అయుబ్, ఉపాధ్యక్షులు లాల్ మహమ్మద్, ఫోటో సూడియో షాదుల్, ముస్తాక్, లతీఫ్, రఫీక్, ఎస్ఎస్ తాజ్, బ్యాంకు రఫిక్, మోయిస్, షకీల్, మజీద్‌లో పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక రాజేష్ థియేటర్ సమీపంలోని మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహానికి నగర మేయర్ మహంకాళి స్వామి, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి ఠాగూర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో , డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## పట్టణములో ఘనంగా పూలే జయంతి వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :**
పట్టణములో ఘనంగా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆర్జీ-2, 3 ఏరియాల్లో ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయాల్లో వివిధ గనులపై మహాత్మా జ్యోతిరావు పూలే 199 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పలువురు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మంచి సామాజిక తత్వ వేత్తయని సుమారు 200 సంవత్సరాలక్రితం సమాజంలో కల రుగ్మతలు బాల్య వివాహాలు, అంటరానితనం, విద్య లేమి వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి వాటి పరిస్కారానికి విశేషంగా కృషి చేశారని తెలిపారు. వేరు వేరుగా జరిగిన కార్యక్రమంలో నాయకులు బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్, బీ. అన్నారావు, బీ. శాంసన్, గంధం సాంబశివరావు, ఐఎన్‌టీయూసీ నాయకులు గడ్డం తిరుపతియాదవ్, మేనేజర్ రావుల పాపయ్య, కే.ఐలయ్య, కోట రమేష్, జీవీ సత్యనారాయణ, కోక సాయిస్వరూప్, నాయకులు సాతిని నాగరాజు, ఓసీపీ-3లో మేనేజర్ భరత్‌కుమార్, సేఫ్టి అధికరి లక్ష్మణ్, సంక్షేమాధికారి అజీజ్, నాయకులు మార్కండేయ, సాలిగామ మల్లేష్, కొంగర రవీందర్, మామిడి తిరుపతి, ఎం. మహేందర్, చిర్ర అంజనేయులు, అట్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త, భావి దార్శనీకుడు పూలే

**-ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య**

**-ఆర్జీ-2లో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు**

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 11 (జనంసాక్షి) :**
గొప్ప సంఘ సంస్కర్త, భావి దార్శనీకుడు జ్యోతిరావు పూలేయని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ-2 ఏరియా జీఎం కార్యాలయంలో, మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహాత్మా జ్యోతి రావు పూలే చిత్రా పటానికి పూల మాలలు సమర్పించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉద్యోగులు అందరూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ.... జ్యోతిరావు పూలే కుల వివక్ష, అంటరానితనం, బాల్య వివాహాలు వంటి సాంఘిక దురాచారాల వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త. బడుగు, వెనుకబడిన వర్గాల , సావిత్రి బాయి పూలే గారి సహకారంతో స్త్రీల విద్యకు ప్రాధాన్యతనిచ్చారు. విద్య ద్వారా సమాజంలో అజ్ఞానాన్ని నిర్మూలించాలని ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఈ కార్యక్రమములో ఏరియా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు, బిసి లైజనింగ్ అధికారి నలివెల్లి వేణుగోపాల్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఏజీఎం (పర్సనల్) పి. అరవింద్ రావు, ఏజీఎంలు చంద్రశేఖర్, సుజన్ మెహ్రా, ఏరియా సర్వే ఆఫీసర్ ఉజ్వల్ బందోపాధ్యాయ, పర్చేస్ డీజీఎం వెంకటరామచంద్ర, ఫైనాన్స్ మేనేజర్, తిరుపతి రెడ్డి, డిజీఎం ఎర్రం వెంకటరాంరెడ్డి, ఎస్ఈ పి.బాలరాజు, మహిళా అధికారులు శిరీష, అశ్విని, సోనియా, ఫణికుమార్, బిసి,ఒబిసి, లైజన్ ఆఫీసర్, బిసి, ఒబిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, ఎ. నవీన్ కుమార్ సింగరేణి బిసి ఉద్యోగుల జనరల్ సెక్రటరీ, జె.రవిందర్, సాంబశివరావు, క్రీడల సూపర్‌వైజర్ నరేందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జూనియర్ ఇన్స్‌పెక్టర్ కలవేని రాజమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

